

# జన ఔషధి కేంద్రాన్ని ప్రారంభించిన ఏంపీ ఈటెల రాజేందర్

**తెలంగాణవీణ, హైదరాబాద్**

ప్రధాని నరేంద్ర మోదీ పేద ప్రజలకు అందుబాటులో జన ఔషధి కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ తెలిపారు. శుక్రవారం కూకట్‌పల్లి నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటు చేసిన జన ఔషధి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏంపీ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేద ప్రజలకు అందుబాటు ధరల్లో మందులు అందించాలనే లక్ష్యంతో ఈ జన ఔషధి కేంద్రాలను దేశవ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా 15 వేల జన ఔషధి కేంద్రాలు ఏర్పాటయ్యాయని, వీటి ద్వారా పేద ప్రజలకు రూ. 2500 కోట్ల విలువైన మందులు తక్కువ ధరలకు అందుబాటులో ఉంచామని వెల్లడించారు. సామాన్యులకు వైద్య ఖర్చులు తగ్గించాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పోలీస్ శాఖ మాజీ అధికారి గోపీనాథ్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు మహేందర్, ప్రీతం రెడ్డి, రంగా రెడ్డి, శేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రాంత ప్రజలకు జన ఔషధి కేంద్రం ఎంతగానో



ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తక్కువ ధరలకే నాణ్యమైన మందులు ఇక్కడ లభిస్తాయన్నారు. దాదాపు 2500 పైగా అనేక రకమైన జబ్బులకు వివిధ రకములైన మందులు ఇక్కడి జన ఔషధి కేంద్రంలో అందుబాటులో ఉన్నాయనీ, మహిళలు వాడుకునే సానిటరీ ఫ్యాట్స్ కూడా రూపాయి కే ఒక ప్యాడ్ అందుబాటులోకి వచ్చినాయని తెలిపారు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 45 కోట్ల సానిటరీ ఫ్యాట్స్ వివిధ రకాల జన ఔషధీ కేంద్రాల ద్వారా సరఫరా చేసిందన్నారు. ఈ సందర్భంగా మాజీ డిజిపి గోపినాథ్ రెడ్డి నిర్వహకులు గోపు రమణారెడ్డి, గోపు లక్ష్మీలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి భారతీయ జనతా పార్టీ నాయకులు , పీఎం జన్ ఔషధీ సభ్యులు పాల్గొన్నారు.






# త్వరలోనే వీరనారి చాకలి ఐలమ్మ,పురస్కారాలు,అవార్డులు

## - చాకలి ఐలమ్మ సంఘం తెలంగాణ

**నల్గొండ చండూరు మే 2 (తెలంగాణ వీణ):**

స్థానిక నల్లగొండ జిల్లా కేంద్రం లో మేడే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా చాకలి ఐలమ్మ సంఘం తెలంగాణ 375/2010 నల్గొండ జిల్లా అధ్యక్షుడు యలిజాల శంకర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పట్టణ కమిటీ ఏర్పాటు చేసి వారితో ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది,పదవ తరగతిలో ఉత్తీర్ణులు విద్యార్థులకు శాలువాతో సన్మానం మరియు చిత్రపటాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి చాఐస రాష్ట్ర అధ్యక్షులు ఫౌండర్ చైర్మన్ రచయిత ఐదారి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సబ్బండ వర్గాల మేల్కొలుపు గాత్రం-చాకలి ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగింపు...స్వచ్ఛ్ భారత్ నిర్మాణ సృష్టికర్త-సంత్ గాడ్గేబాబా బాటలో సాగుదాం...ఐదారిలో అడుగులు వేద్దాం అంటూ సాగుతున్నటువంటి చాకలి ఐలమ్మ సంఘం తెలంగాణలో రాబోయే రోజుల్లో అనేక పోరాటాలకు మనము ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాల్సినటువంటి సమయం ఆసన్నమైందని.ఐలమ్మ నిరంతర స్ఫూర్తి సందేశం అని ఓ నడుస్తున్న చరిత్ర నీ త్వరలోనే చాకలి ఐలమ్మ ఆశయం కొనసాగింపులో భాగంగా ప్రతిభావంతులకు సన్మానాల మాత్రమే చేస్తున్నాము అని త్వరలోనే,

విద్యార్థులను,మేధావులను,కవులను, కళాకారులను ఉద్యమకారులకు పోరాట యోధులకు ఉన్నత శిఖరాలు అదిరోదించిన ప్రతిభావంతులకు,వీరనారి తెలంగాణ తల్లి చాకలి ఐలమ్మ తో పాటు స్వచ్ఛభారత్ నిర్మాణ్ కర్త సంత్ గాడ్గే బాబా అవార్డులు పురస్కారాలు చాకలి ఐలమ్మ సంఘం ఆధ్వర్యంలో గొప్ప కార్యక్రమానికి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని నల్గొండ జిల్లా ఉద్యమాల గడ్డ అయినటువంటి నల్గొండ జిల్లా నుంచి శ్రీకారం చుట్టబోతున్నట్టు తెలిపారు.ప్రధాన కార్యదర్శి ఐతరాజు లక్ష్మణ్ మాట్లాడుతూ ఐలమ్మ చరిత్రను భావజాల వ్యాప్తి కోసం ఇంకా కృషి చేయవలసిందిగా అన్నారు.

నల్గొండ జిల్లాలో ఇలాంటి మంచి



ప్రోగ్రాం తీసుకున్నందుకు జిల్లా అధ్యక్షుడు యలిజాల శంకర్ ను అభినందించారు.

ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ఆశయాలను ఐదారి దిశలో నూతన కమిటీ ముందుకు తీసుకెళ్తామన్నారు.

నల్లగొండ పట్టణ నూతన కమిటీ

నల్లగొండ పట్టణ అధ్యక్షులుగా నలపరాజు సైదులు,గౌరవ అధ్యక్షులుగా భూతరాజు సైదులు, ఉపాధ్యక్షులుగా అయితరాజు ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా భూతరాజు శంకర్, కోశాధికారిగా దూదిగామ నాగరాజు, కార్యదర్శిగా కుంచం చందు లకు నియామక పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో భూతరాజు లింగస్వామి,యలిజాల సంతోష్, కొండూరు నాగరాజు,యలిజాల రాహుల్,వెంకట్, భూతరాజు రాంబాబు,గిరి,యలిజాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# రామానాయుడు స్టూడియోస్‌కు చుక్కెదురు

## ప్రభుత్వ నిర్ణయంపై జోక్యం చేసుకోలేమన్న ధర్మాసనం

**న్యూఢిల్లీ,మే2(తెలంగాణ వీణ):**

సుప్రీం కోర్టులో సురేష్ ప్రొడక్షన్స్‌కి చుక్కెదురైంది. రామానాయుడు స్టూడియో భూముల వ్యవహారంలో సురేష్ ప్రొడక్షన్స్‌కు ఊరట దక్కలేదు. ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ విశాఖపట్నంలో రామానాయుడు స్టూడియోకు కేటాయించిన భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. విశాఖలో ఫిల్మ్ సిటీ కోసం కేటాయించిన భూములను ఇతర అవసరాలకు కూడా వాడుకోవచ్చని అప్పట్లో జగన్ ప్రభుత్వం సురేష్ ప్రొడక్షన్స్‌కు అనుమతి ఇచ్చింది. రామానాయుడు స్టూడియో కోసం కేటాయించిన భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం జరుగుతుందని, అందుకే సురేష్ ప్రొడక్షన్స్‌కు కేటాయించిన భూములను రద్దు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వ నిర్ణయాన్ని రద్దు చేస్తూ షోకాజ్ నోటీసు ఇచ్చింది. ప్రభుత్వ షోకాజ్ నోటీసును సుప్రీంకోర్టులో సురేష్ ప్రొడక్షన్స్ సవాల్ చేసింది. విచారణ జరిపిన జస్టిస్ అభయ్ శ్రీనివాస్ ఓకా ధర్మాసనం జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. మధ్యంతర ఉపశమనం అడుగుతున్నారని, అది కుదరదని సుప్రీం కోర్టు తేల్చి చెప్పింది. అవసరం అనుకుంటే.. ప్రభుత్వ షోకాజ్ నోటీసుపై సంబంధిత కోర్టును ఆశ్రయించాలని జస్టిస్ జస్టిస్ అభయ్ శ్రీనివాస్ ఓకా పిటిషనర్‌కు సూచించారు. పిటిషన్ ఉపసంహరించుకుంటామని సురేష్ ప్రొడక్షన్స్ కోరగా, ధర్మాసనం అనుమతించింది.

# దేశ ప్రధాని నరేంద్ర మోడీ కి పాలాభిషేకం చేసిన ఎంపీ నగేష్

## - ఎమ్మెల్యే పాయల్ శంకర్

**తెలంగాణ వీణ న్యూస్ ఆదిలాబాద్ :**

దేశ భవిష్యత్తుకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ, దేశ ప్రజల జన గణన మరియు కులగనను చేయాలని నిర్ణయించినందుకు ఆదిలాబాద్ ఎంపీ గెడం నగేష్,ఎమ్మెల్యే పాయల్ శంకర్ శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.వారు మాట్లాడుతూ దేశంలో జనగణన ఎంత ముఖ్యమైనదో అలానే కులగనన కూడా అంతే ముఖ్యమైనదని ఏ వర్గానికి చెందిన వాళ్ళు ఎందరో తెలిసే విధంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తారని,దేశంలో అన్ని రాష్ట్రాలకు కూడా ఈ కులగణన ప్రతి వర్గానికి అన్ని పథకాలు అందే విధంగా ఈ కుల గణన ఉపయోగపడుతుందని తెలియజేశారు.ఈ నిర్ణయం దేశంలో ప్రజలకు మంచి జరిగే విధంగా ఉపయోగపడుతుందని కేంద్ర ప్రభుత్వం కుల గణన విషయాన్ని తీసుకొచ్చిందన్నారు.దీనికిగాను ఎమ్మెల్యే పాయల్ శంకర్,ఎంపీ గోడం నగేష్ దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బ్రహ్మానందం,పట్టణ అధ్యక్షులు వేదవ్యాస్,జోగు రవి, రవి రెడ్డి, భూమేష్, రాకేష్, సుభాష్, దయాకర్ బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అర్హులైన వారిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

## - బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు డిమాండ్

**తెలంగాణ వీణ న్యూస్ కృష్ణ... నారాయణపేట జిల్లా**

మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలోని ఇల్లు లేని వారిని గుర్తించి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం ఎంపీఓ విజయలక్ష్మి కు వినతి పత్రం ఇచ్చి డిమాండ్ చేశారు. గ్రామాలలోని ఇందిరమ్మ కమిటీల ద్వారా కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులకు మరియు ప్రభుత్వ ఉద్యోగులకు మంజూరు చేశారని మరి కొంత మంది డబ్బులు తీసుకొని ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తున్నారని అన్నారు. ఈ ఇందిరమ్మ గ్రామ కమిటీ నాయకులు అర్హులను అనర్హులుగా గుర్తించి, అనర్హులను అర్హులుగా చేశారు. ఇదేనా ప్రభుత్వం అధికారులు చేస్తున్నది. అర్హులకు న్యాయం చేయని యెడల అర్హులైన అభ్యర్థుల తరుపున పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. లేని పక్షంలో ఎంపిడిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అధికారులను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు శివరాజ్ పాటిల్, మాజీ సర్పంచ్ లు అంబ్రేష్,వై. శివప్ప,శంకర్ నాయక్, మహాలింగ,భీమ్,సురేష్, వెంకటేష్,అంజప్ప,మారెప్ప, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# ఇప్పటికీ 72 వేల 484 మెట్రిక్ టన్నుల వడ్ల కొనుగోలు పూర్తి

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**తెలంగాణ వీణ న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో రైతు సోదరులు గత బి.ఆర్.ఎస్ పాలనలో ధాన్యం కొనుగోలు, ప్రజా పాలనలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు మధ్య తేడాను గమనించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం కోనరావుపేట మండలంలోని నాగారం గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించిన అనంతరం మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేగవంతంగా వడ్ల కొనుగోలు జరుగుతుందని, రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో యాసంగి మార్కెటింగ్ సీజన్ మే 01 నాటికి 2021-22 లో 175 కొనుగోలు కేంద్రాల ద్వారా 233 మెట్రిక్ టన్నులు, 2022-23 లో 229 కొనుగోలు కేంద్రాల ద్వారా 9 వేల 424 మెట్రిక్ టన్నులను గత ప్రభుత్వం కొనుగోలు చేస్తే, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 2023-24 లో 220 కొనుగోలు కేంద్రాల ద్వారా 67 వేల 520 మెట్రిప్ టన్నులను, ప్రస్తుత సంవత్సరం 244 కొనుగోలు కేంద్రాల ద్వారా 72 వేల 484 మెట్రిక్ టన్నులను కొనుగోలు చేశామని అన్నారు. మే 01 నాటికి గత ప్రభుత్వం కంటే ఎన్నో రెట్లు అధికంగా ధాన్యం కొనుగోలు చేసి, డబ్బులు సకాలంలో చెల్లిస్తున్నామని తెలిపారు. ఎఫ్సీఐ నిర్దేశిత ప్రమాణాల మేరకు ధాన్యాన్ని తీసుకుని వస్తే వెంటనే కొనుగోలు చేస్తున్నామని అన్నారు. రైతులు మాట్లాడుతూ గత ప్రభుత్వం తాలు తప్ప పేరుతో రైతులను నిలువునా మోసం చేసిందన్నారు. సంచికి 44 కిలోలు తూకం వేశారని కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు న్యాయం జరుగుతుందని తెలిపారు.



